Downloaded From :http://cbseportal.com/

SET-4

Series JMS/C

Code No. 57

Roll No.

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **11** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో రాయాలి.
- **16** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **11** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **16** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు తెలంగాణ

# TELUGU TELANGANA

*సమయం : 3 గంటలు* — *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* — *Maximum Marks : 80*



Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

*This Question Paper is divided into **four** sections :*

| | |
|---|---|
| Section A : Reading Comprehension | *10 marks* |
| Section B : Writing | *14 marks* |
| Section C : Grammar | *24 marks* |
| Section D : Literature | *32 marks* |

## విభాగం – ఎ / SECTION A *(10 Marks)*

**1.** ఈ కింది గద్యాంశాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి : *2×5=10*

మనసులో అభిప్రాయాలను, ఆలోచనలను రూపొందించు కోవడానికి భాష ఒకసాధనం. అది ప్రధానంగా ఒక సామాజిక విషయం. భాష సమాజంలోని అన్ని రంగాల్లోను, లోక వ్యవహారాలకు ఉపయోగపడతుంది. ఒక సమాజంలోని విజ్ఞానాభివృద్ధి ఆ సమాజంలోని భాషలో ప్రతి బింబించాలి. విభిన్న సమాజ అవసరాలన్నిటినీ ఆభాష ప్రయోజనాత్మకంగా సమర్థంగా నిర్వహించాలి.

ఆటవికులు గాని, అనాది జాతుల వాళ్లు గాని మాట్లాడేభాషలు వాళ్ల అభిప్రాయ ప్రకటనకు సరిపోవు అని అన్నవారులేరు. నిజానికి 'తాన్సుబరీ' అనే విదేశీయుడు చెప్పినట్లు "ఒక భాష దాన్ని మాట్లాడే ప్రజలకన్న గొప్పదీగాదు, అలా అని తక్కువదీకాదు". ఇంగ్లిషు తమ మాతృభాష కాకపోయినా నిరంతరం ఆ భాషలోనే ప్రసంగించే పెద్దలనేకులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను, తమ మాతృఫాషలో చెప్పడానికి ప్రయత్నం చేయడంలేదు. ఇది ఇలాగే కొనసాగితే క్రమంగా అనేక భాషలు వెనుకబడే ప్రమాదం లేకపోలేదు. ఎవరెన్ని భాషలు నేర్చినా అవన్నీ తమ తమ మాతృభాషల మూలంగానే అర్థంచేసుకోవలసి ఉంటుందనేది సత్యం. మాతృభాష ద్వారానే అవి సాధ్యపడతాయని చెప్పకనే చెప్పవచ్చు. మాతృ భాషకున్న శక్తి అపారమైనది.

**ప్రశ్నలు :**

(i) భాష దేన్ని ప్రతిబింబించాలి ?

(అ) విజ్ఞానాభివృద్ధిని

(ఆ) ఆర్థికాభివృద్ధిని

(ఇ) జాతిపెరుగుదలను

(ఈ) పై మూడూ కావు



Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

(ii) ఆటవికులు, అనాదిజాతులవారి భాష–వాళ్ల, వాళ్ల 'అభిప్రాయాలు' చెప్పడానికి సరిపోతుందా ?

(అ) చాలదు

(ఆ) ఇంకాకావాలి

(ఇ) సరిపోతుంది

(ఈ) చెప్పలేము

(iii) భాష ఎటువంటి సాధనం ?

(అ) భాష డబ్బు సంపాదనకు ఒక సాధనం

(ఆ) ఆలోచనలను రూపొందించుకోవడానికి ఒకసాధనం

(ఇ) విదేశాలకు వెళ్లుటకు ఒకసాధనం

(ఈ) ఈ పై మూడూ కావు

(iv) మాతృభాషకున్న శక్తి ఎటువంటిది ?

(అ) పరిమితమైనది

(ఆ) స్థిరమైనది

(ఇ) అపారమైనది

(ఈ) చాలాతక్కువైనది

(v) భాషను గురించి తాన్సుబరీ ఏం చెప్పాడు ?

(అ) ఒకభాష అది మాట్లాడే ప్రజలకన్నగొప్పదీ కాదు, తక్కువదీ కాదు

(ఆ) ఒక భాష అదిమాట్లాడే ప్రజలకన్నాగొప్పది

(ఇ) ఒక భాష అది మాట్లాడే ప్రజలకన్నా చాలాతక్కువ

(ఈ) ఒక భాష అదిమాట్లాడే ప్రజల కంటె గొప్పదేమో


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

## విభాగం - బి / SECTION B *(14 Marks)*

**2.** ఈ కింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి : *1×6=6*

నల్లగొండ జిల్లా – మిర్యాలగూడెం నివాసి "యాదగిరి" అనేరైతు "గతసంవత్సరం నకిలీ విత్తనాలవల్ల" కలిగిన నష్టాన్ని, బాధలను వివరిస్తూ, కనీసం ఈ సంవత్సరమైనామంచి విత్తనాలను, ఎరువులను సకాలంలో రైతాంగానికి అందించవలసిందిగా కోరుతూ నల్లగొండ జిల్లా కలెక్టరు గారికి వ్రాసినట్లుగా ఒకలేఖ రాయండి.

**3.** నీపేరు ప్రసాదు పాఠశాల నుండి ఇంటికివెళుతుండగా "అతివేగం వలన జరిగిన రోడ్డు ప్రమాదాన్ని" నీవు చూడటంజరిగింది. ఆ ప్రమాదంవలన నీమనస్సులో కలిగిన భావాలు, బాధను దినచర్య రూపంలో రాయండి. *1×4=4*

**4.** నీపేరు శ్రీనివాసరావు నీవు రంగా రెడ్డి జిల్లా కొండా పూర్ లోని శారదానికేతన్ పాఠశాలలో పదవతరగతి చదువు తున్నావు "వినాయకనిమజ్జనం" సందర్భంగా జరిగిన ఊరేగింపు విశేషాలను – క్రింది అంశాల ఆధారంగా "జైతెలంగాణా" దిన పత్రికకు వార్తా నివేదికను తయారు చేయండి. *1×4=4*

సెప్టంబరు 23 ఆదివారం గణేశ్ నిమజ్జనం ఉరే గింపు. కేవలం ఎడ్ల బండ్లపైన, భక్తులు తలపైనమోస్తున్న గణేశ్ విగ్రహాలు వాతావరణ కాలుష్యంగా కుండా దూరంగా ఉంచిన వాహనాలు – పోలీసుల పహారా ప్రభుత్వం కల్పించిన భద్రతా ఏర్పాట్లు – వైద్యశిబిరాలు మంచినీటి సదుపాయం. తప్పెట్లు, తాళాలు – యువతీ యువకుల నృత్యాలు – మైకులహోరు – భక్తుల కోలాటాలు – తీన్ మార్ తప్పెట్లకు పిల్లాపెద్దల చిందు నృత్యాలు – పాల్గొన్న రాష్ట్రమంత్రులు.


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

## విభాగం – సి / SECTION C

*(24 Marks)*

**5.** ఈ కింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువ నీయబడిన ప్రశ్నలకు కిందగల జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి : *1×3=3*

"అతని జయింప శక్యమె జయంతు నితమ్ముడు సోయగమ్మునన్"

(i) ఈ పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది ?

(అ) ఉత్పలమాల

(ఆ) మత్తేభము

(ఇ) చంపకమాల

(ఈ) శార్దూలము

(ii) పై పద్యపాదంలో వరుసగా ఉండే గణములేవి ?

(అ) భ, ర, న, భ, భ, ర వ

(ఆ) మ, న, జ, స, త, త, గ

(ఇ) స, భ, ర, న, మ, య, వ

(ఈ) న, జ, భ, జ, జ, జ, ర

(iii) పై పద్యపాదంలో యతిమైత్రి ఎన్నవ అక్షరం ?

(అ) 10వ అక్షరం

(ఆ) 14వ అక్షరం

(ఇ) 11వ అక్షరం

(ఈ) 13వ అక్షరం

**6.** క్రింది ప్రశ్నల దిగువ ఇచ్చిన జవాబులలో సరియైన జవాబును ఎంచుకొని రాయండి : *1×3=3*

(i) ఉపమాలంకారము అనగా :

(అ) ఉపమేయమును ఉపమానముగా ఊహించి చెప్పుట

(ఆ) ఉపమేయమునందు ఉపమాన ధర్మమును ఆరోపించుట

(ఇ) ఉపమాన, ఉపమేయములకు అభేదమను వర్ణించుట

(ఈ) ఉపమాన, ఉపమేయములకు చక్కనిపోలికను వర్ణించుట


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

(ii) "లక్ష్మీ, సరస్వతులు సంపదలను, విద్యను ప్రసాదింతురు," ఈ వాక్యమునందలి అలంకారము ఏమిటి ?

(అ) అతిశయోక్తి అలంకారం

(ఆ) క్రమాలంకారం

(ఇ) అర్థాంతరన్యాసాలంకారం

(ఈ) ఉత్ప్రేక్షాలంకారం

(iii) అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణ :

(అ) లక్ష్మీ దేవి చంద్రునివలె సౌందర్యంతో శోభిస్తుంది

(ఆ) మా ఊరునందలి చెరువు సముద్ర మును మించినది

(ఇ) ఎన్ని సొమ్ములున్నా తారలు దేవతలు కాలేరు

(ఈ) అతడు సాక్షాత్తు శివుడేనేమో !

**7.** ఈ క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాలలో సరైనదానిని ఎన్నుకుని రాయండి : *1×3=3*

(i) "అజ్ఞానాంధకారము" దీనికి విగ్రహవాక్యము :

(అ) అజ్ఞానము యొక్క అంధకారము

(ఆ) అజ్ఞానము వలన అంధకారము

(ఇ) అజ్ఞానము అనెడి అంధకారము

(ఈ) అజ్ఞానాలు, అంధకారాలు

(ii) ద్విగు సమాసమునకు సరైన ఉదాహరణ :

(అ) దశకంఠుడు

(ఆ) దశదిక్కులు

(ఇ) అన్నదమ్ములు

(ఈ) నగరారణ్యము


Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

(iii) ఉభయపదార్థ ప్రాధాన్యత గలది :

(అ) రూపక సమాసం

(ఆ) బహువ్రీహి సమాసం

(ఇ) ద్విగు సమాసం

(ఈ) ద్వంద్వ సమాసం

**8.** ఈ క్రింది ప్రశ్నలకు దిగువున ఇచ్చిన సమాధానాలలో సరైనదానిని ఎన్నుకుని రాయండి : *1×6=6*

(i) పుంప్వా దేశ సంధికి ఉదాహరణ ఏది ?

(అ) కనుచూపుమేర

(ఆ) గెలుపుగుఱ్ఱము

(ఇ) సముద్రపు నీరు

(ఈ) పులుపు మామిడి

(ii) "చిట్ట చివర" ఇది ఏ సంధికి ఉదాహరణ ?

(అ) ద్విరుక్త టకార సంధి

(ఆ) ఆమ్రేడిత సంధి

(ఇ) పడ్వాది సంధి

(ఈ) హల సంధి

(iii) ఆగమము అనగా నేమి ?

(అ) శత్రువువలె ఉన్నవాటిని తొలిగించివచ్చేది

(ఆ) మిత్రునివలె ప్రక్కనవచ్చిన చేరేది

(ఇ) శత్రు మిత్రుల వలెగాక మరోవిధంగా జరిగేది

(ఈ) విధించిన కార్యం తప్పనిసరిగా జరిగేది


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

(iv) త్రిక సంధికి ఉదాహరణ ఏది ?

(అ) జివ్వనినట్లు

(ఆ) షడ్విధములు

(ఇ) క్రొవ్వొత్తి

(ఈ) అవ్విధము

(v) ద్విరుక్త టకార సంధికి ఉదాహరణ ఏది ?

(అ) కట్టమీద

(ఆ) పట్టపగలు

(ఇ) నట్టిల్లు

(ఈ) పుట్టిల్లు

(vi) "పడ్వా దులు పరంబులగునపుడు ముపర్ణకమునకు లోప, పూర్ణ బిందువులు విభాషనగు." ఈ సూత్రమునకు తగిన ఉదాహరణ ఏది ?

(అ) అశ్వము పడెను

(ఆ) ఆవేశ పడెను

(ఇ) జారి పడెను

(ఈ) తొందర పడెను

**9.** కింది వాక్యాలలోని పర్యాయ పదాలను గుర్తించి రాయండి : *1×3=3*

(i) గృహిణి గృహమునకు అందం, ఇల్లాలు ఇంటికి దీపం.

(ii) శరీరానికి స్నానం తేజస్సు ఇస్తుంది. అదిలేని దేహం అనారోగ్యంతో తేజోహీనమవుతుంది.

(iii) పేదవాడిగుండె చప్పుడు ప్రభువులు గుర్తించిన పుడ, వారి పెద్ద హృదయం ఆవిష్కరించబడుతుంది.


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

**10.** కింది జాతీయాలలో **రెండింటికి** అర్థాలు రాసి సొంత వాక్య ప్రయోగం చేయండి : *2×2=4*

(i) సుగ్రీవాజ్ఞ

(ii) నిండుకొన్నని

(iii) చెవివారిచ్చివినుట

(iv) నక్షత్రకుడు

**11.** కింది సామెతలలో **రెండింటికి** అర్థాలు రాయండి : *1×2=2*

(i) తోచని పనికి తొక్కులాటెక్కువ

(ii) కాకిపిల్లకాకికిముద్దు

(iii) గోరంతను కొండంతలు చేయుట

(iv) మంత్రాలకు చింతకాయలు రాలవు

## విభాగం – డి / SECTION D *(32 Marks)*

**12.** కింది ప్రశ్నలలో **రెండింటికి** నూరేసి పదాలలో సమాధానాలు రాయండి : *3×2=6*

(i) పత్రికలలోని సంపాదకీయాలకు సాధారణ వార్తాంశాలకు మధ్యనున్న భేదాలేలి ?

(ii) చెఱువుల ప్రాముఖ్యత ఏమిటి ?

(iii) కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారిని రచయిత గురుస్థానీయులుగా ఎందుకు భావించాడు ?

(iv) తెలంగాణను "ఈజిప్టువలె ప్రపంచపు అంగడి" అనడానికి కారణాలు రాయండి ?



Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

**13.** ఈ కింది ప్రశ్నలలో ఏవేని **మూడింటికి** అరవయ్యేసి పదాలలో సమాధానాలు రాయండి : *2×3=6*

(i) సంపాదకీయ వ్యాసంలోని భాష, శైలి ఎట్లా ఉంటుంది ?

(ii) నాటి తెలంగాణాలో కూడ తెలుగు భాష ఉచ్చస్థితిలో ఉందని ఎట్లు చెప్పగలరు ?

(iii) "ఎవరి భాష వాళ్లకు వినసొంపు" పాఠ్యభాగ రచయితను, గూర్చి, రచనాశైలిని గూర్చి పరిచయం చేయండి.

(iv) ఎంత చెడ్డగని, ఎంతబాగా బతికినగని, ఇంకేణి ఆసరాతోటి, మంది భుజాలెక్కి నడవకుండ, పైనం సాగితేచాలు అన్న అక్కమాటలలోని ఆంతర్యం ఏమిటి ?

**14.** ఈ కింది పద్యాలలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి : *6×1=6*

(i) నీయొడిలోన పెంచితివి నిండుగ కోటి తెలుంగు కుర్రలన్
ప్రాయము వచ్చినంతనె కృసాణములిచ్చితి, యుద్ధమాడివా
జ్రేయభుజాబలమ్ము దరిసింపజగమ్ము, నవాబుతో సవాల్
ఛేయుమటంటి, వీతెలుగు రేగడిలో జిగిమెండ మాతరో !

(ii) సిరిలేకైన విభూషితుండెయలు భాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదాన తికేలనీగి చెవులందున్నిన్కి వక్త్రంబునన్
స్థిర సత్యోక్తి భుజంబుల న్విజయుమున్ చిత్తింబునన్ సన్నహో
హరసౌజన్యము గల్గినన్ సురభిమల్లా ! నీతివాచస్పతీ.


Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

**15.** ఈ కింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి** నూరేసి పదాలలో సమాధానాలు రాయండి : *3×2=6*

(i) "భిక్ష" పాఠ్యాంలోని కథను సంక్షిప్తంగా రాయండి.

(ii) బలిచక్రవర్తి శుక్రాచార్యునకిచ్చిన సమాదానమేమిటి ?

(iii) "జీవనభాష్యం" పాఠం ద్వారా సి. నారె ఇచ్చిన సందేశం ఏమిటి ?

(iv) నేడు నగరజీవనం ఎందుకు సంక్లిష్టంగా మారిందో విశ్లేషించండి ?

**16.** ఈ కింది ప్రశ్నలలో **రెండింటికి** నూరు ఇరవయ్యేసి పదాలలో జవాబులు రాయండి : *4×2=8*

(i) సీతారాముల వివాహం ఎలా జరిగింది ?

(ii) వనవాసకాలంలో రాముని దర్శించిన భరతుడు ఎలా వెనుతిరిగాడు ? ఏంచేసాడు ?

(iii) వాలివధకు కారణమేమిటి ? అతని వధ ఎలా జరిగింది ?

(iv) రాయబారానికి వెళ్లిన అంగదుడు రావణుని ఏమనిహెచ్చరించాడు ? ఫలితం ఏమిటి ?


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE